# (కళ)ంకితం

"నాటకం జయాపజయాలు ఈ ఒక్క సీనుమీదే ఆధారపడున్నాయి." పదోసారి అనుకున్నాడు రాజారావు, ఊపిరి బిగపట్టుకుని, గుడ్లప్పగించి చూస్తూ ఈ నాటకం విజయవంతమయితే ఆంధ్రదేశంలో తనకు తిరుగులేని పేరొస్తుంది. చెప్పుకోతగ్గ సమాజాలన్నీ ఈ పోటీలో పాల్గొంటున్నాయి.

ప్రాణభయంతో మెలికలు తిరుగుతూ, చిక్కకుండా దెబ్బతప్పించుకుంటూ, చరచర పాకే పాములా పరుగెత్తుతోంది కామాక్షి. కళ్ళల్లో విపరీతమయిన భయాన్ని, పెదావుల్లో ఒణుకునీ, గుండెల్లో దడనీ అనన్యసామాన్యంగా ప్రదర్శిస్తోంది. అతి వేగంగా స్టేజి అంతా కలియ తిరుగుతోంది.

ఆమె వెనకే చేతులు చాపి వురుకుతూ, పొడారిపోయి, ఖర్జూరపు గింజల్లాంటి పెదవులతో, చింతనిప్పుల్లాంటి కళ్ళతో ఆమెను అందుకో చూస్తున్నాడు విలన్ పాత్రధారి రెడ్డి

అప్పటి వరకూ జరిగిన నాటకాలకంటే చక్కగా సీరియస్‌గా జరుగుతున్న ఈ నాటకాన్ని మరింత ఆసక్తిగా గమనిస్తున్నారు న్యాయనిర్ణేతలు. కామాక్షి నటనాచాతుర్యంతో నాటకానికి పటుత్వాన్ని కలిగిస్తోందని వారు అప్పటికే గ్రహించారు.

రెడ్డిని తప్పించుకుంటూ, మరింత వేగంగా స్టేజి అంతా కలియతిరిగేస్తూ, చిన్న చిన్న వస్తువుల్ని అతని మీదకు విసుర్తూ, పెద్దసామాన్లని అతనికి అడ్డంగా పడేస్తూ, అతిసహజంగా నటిస్తోంది. ఇంక రిహార్సల్స్‌లో సాధన చేసిన ప్రకారం ఆమె కాలు మడతపడి, బోర్లాపడటం, రెడ్డి ఆమెను అందుకుని తనవైపు తిప్పుకుంటే, ఆమె అతని ముఖం మీద చెయ్యివేసి త్రోసి, బయటకు పారిపోవడం మిగిలివున్నాయి.

బోర్లాపడింది కామాక్షి.

రెడ్డివంగి ఆమెను అందుకున్నాడు. బలంగా పైకి లేపాడు. తనవైపు తిప్పుకున్నాడు. ఆమె అతని ముఖం మీద చెయ్యివేసి తోసి, వెనుతిరిగింది.

రెప్పవాల్చకుండా చూస్తున్నారు ప్రేక్షకులు.

ఊపిరి బిగపట్టి గమనిస్తున్నాడు డైరెక్టర్ రాజారావు. రెడ్డి కదలికలని తను చెప్పింది రెడ్డి సాహసించి చేస్తాడా చెయ్యడా? చేస్తే బెస్ట్ ప్రొడక్షన్ ప్రయిజ్ గ్యారంటీయే!!

తను బయటకు వెళ్తూనే లైట్లు ఆరి, కర్టెన్ పడుతుందనే అనుకుంది కామాక్షి. కాని...అలా జరగలేదు. ఘోరమే జరిగింది.

బయటకు పరుగెత్తుతున్న ఆమెవైపు దూకి, మెడవద్ద చెయ్యివేసి, వీపు పొడవునా బలంగా క్రిందకు లాగాడు రెడ్డి.

అంతే!!!

పర్రుమంటూ చిరిగిన జాకెట్టు బట్టముక్క అతని చేతుల్లోకి వచ్చినట్లు గమనించిన కామాక్షి శిలాప్రతిమే అయిపోయింది!! మరోక్షణానికి తేరుకుని, బయటకు పరుగెత్తబోయింది కాని, ఆమె పయటను దొరకపుచ్చుకుని వెనక్కి లాగాడు రెడ్డి. పిచ్చెక్కినట్లయ్యింది కామాక్షికి. ఆమె వీపు భాగం ఆచ్ఛాదన లేకుండా ప్రేక్షకులకు కనబడ్తోంది. అప్రయత్నంగానే అనేక తలలు వంగాయి. అనేక కళ్ళల్లో నీళ్ళూరాయి. న్యాయనిర్ణేతల రెప్పలు వాలాయి. గబుక్కున పయటను లాక్కోవడానికి ప్రయత్నించింది కామాక్షి. రెడ్డి విడవలేదు. సరికదా రెండడుగులు వెనక్కివేసి గట్టిగా లాగాడు. ఆమె క్రిందపడింది.


చలన రహితులై, ఊపిరి బిగపట్టి కూర్చున్నారు ప్రేక్షకులు, న్యాయనిర్ణేతలూ

రాజారావు ఆనందానికి అవధులు లేవు.

గ్రాండ్ సక్సెస్!!

ఏమాత్రం వెగటుగా అనిపించినా జనం గోల చేసివుండేవారు.

ఇంత నిశ్శబ్దంగా వున్నారూ అంటే సీను అత్యంత సహజంగా, హృదయా



తులసి బాలకృష్ణ

ంను పిండేదిగా వుంపన్నమాట.

వెల్లకిలాపాలి, అసహాయంగా,దీనంగా పయిటను లాక్కోపడానికి విఫల ప్రయత్నం చేస్తోంది కామాక్షి. 'దేవుడా ఏవిటీ పరీక్షనాకు? ఈ సీను ఈ విధానంలో చేయిస్తామని వీళ్లు ముందే ఎందుకు చెప్పలేదూ? పొరబాటున జరిగిందా? కనీసం లైట్లయినా ఆర్పితే బాగుండును కదా? పొరబాటున జరిపి వుంటే ఇతగాడు పయిటని ఇంత గట్టిగా ఎందుకు పట్టుకున్నట్లు? కథ ప్రకారం తను తప్పించుకు పారిపోవాలే! ఇప్పుడేం గతి? ఏం చెయ్యబోతున్నాడితను?'

కామాక్షి కళ్లు అశ్రుభాండాలే అయ్యాయి.

రెడ్డి మరో అడుగు ముందుకు వేసాడు, కసిగా చూస్తూ.

ఆమె రెక్కలు పుచ్చుకుని పైకిలేపి, దగ్గరకు తీసుకోబోయాడు. ఇప్పుడు ఆమె రిహార్సల్సులో చేసినట్లు తన ముఖం మీద చెయ్యివేసి తోసి, పారిపోతుందని వూహించాడు.

కానీ, అలా జరగలేదు.

దెబ్బతిన్న కామాక్షి ఉక్రోశంగా చూస్తూ, కాలుమడిచి ఎత్తి, రెడ్డి కడుపులో తన్నింది బలంగా.

"అమ్...మ్మా!!!" అంటూ విరుచుకు పడ్డాడు రెడ్డి ధభేలుమని.

గబుక్కున ఒంటి నిండా పైటకప్పుకుని, బయటకు పరుగెత్తింది కామాక్షి.

లైట్లు ఆరాయి.

తెర జారింది.

కరతాళ ధ్వనులతో హాలు దద్దరిల్లి పోయింది.

రాజారావు తేరుకోవడానికి కష్టపడాల్సి వచ్చింది. పిచ్చి ఆనందం అతని గుండెల్ని కమ్మేసింది. పడివున్న రెడ్డి దగ్గరకు పరుగున వెళ్లి, 'చెయ్యందించి, 'వెల్‌డన్ యంగ్ మాన్ గెటప్' అన్నాడు తల నిమురుతూ.

"ఏం వెల్‌డనో, మీ వల్ల చచ్చేతాపు తిన్నాను" నీరసంగా మూలిగాడు రెడ్డి, పొత్తికడుపు చేత్తో ఒత్తుకుంటూ.

"అమోఘంగా వచ్చింది సీను. జనానికి పిచ్చెక్కి గుడ్లప్పగించి చూస్తూండిపోయారు. మనకు బెస్ట్ ప్రొడక్షన్ ఎగ్గొట్టడానికి జడ్జీ గాళ్ళకు ఎన్ని గుండెలో చూస్తాను.

"కానీ రిహార్సల్సులో లేని ఈసీన్లేవిటి మహాశయా? ఆమె జాకెట్ చింపినా నాటకాన్ని ఆమె పాడు చెయ్యదూ, కానియ్యి అన్నారు నాతో, బాగానే వుంది. ఈ చచ్చేతాపేవిటి నాకు? కొంపతీసి, నాకు తెలియకుండా ఆమెకు అలా చెయ్యమని చెప్పివుంచారా ఏవిటి?"

"ఛఛఛ-అదేం లేదుగానీ-ముందులే. త్వరగా కానివ్వాలి. అయిదు నిముషాల్లో తెరతీయాలి. ఆఖరిసీను ఇంకా బ్రహ్మాండంగా రావాలి."


"ఇంతకీ కామాక్షి ఎక్కడుంది?"

"అదే చూద్దాం పద" అంటూ రెక్కపట్టుకు లేవదీసి, "సారీచెప్పు ఆమెకు" అన్నాడు రాజారావు రహస్యంగా.

తెల్లబోయి చూసాడు రాజారావువైపు రెడ్డి. అతని అహం దెబ్బతింది.

"నీకు తెలీదు పిచ్చాడా - ఎంతకో ఆపరేషన్ ఇచ్చే కళాకారిణి అయినా దెబ్బతినే పరిస్థితి కలిగించాం మనం- అఫ్‌కోర్సు,మన స్వార్థం కోసం ఇప్పుడు ఆవిడగారు తరవాత సీన్లో నటించను





పొమ్మంటే...." అంటూ చెబ్తూన్న రాజారావు, కంగారుగా వస్తూన్న శేఖరాన్ని చూసి ఆగిపోయాడు.

"గురువుగారూ - కామాక్షి ఏడుస్తూ వెళ్ళి. గ్రీన్‌రూం తలుపులు బిడాయించుకుంది. నాకెందుకో భయంగా వుంది" అన్నాడు వెర్రిచూపులు చూస్తూ.

ఖంగుతిని గుటకలు మ్రింగాడు రాజారావు.

బిగుసుకు పోయాడు రెడ్డి.

ముగ్గురూ గ్రీన్‌రూంవైపు పరుగెత్తారు.

"ఏడుస్తూ వెళ్ళి తలుపులు వేసుకుందా?" తనలో తనే ప్రశ్నించుకున్నట్లు గొణుక్కున్నాడు రాజారావు- కొంపదీసి నాటకం ఆగిపోదు కదా అనే భయంతో.

"అయినా రెడ్డిగారింత దారుణంగా ఓవర్ అయిపోవడం బావులేదు సార్" ఉండబట్టలేక అనేశాడు శేఖరం.

రెడ్డి గొంతు తడారిపోయింది-

'కొంపతీసి లోపల... ఏ అఘాయిత్యమైనా చేసుకుంటేనో...' ఆ మాటే అనేశాడు గాభరాగా, "తలుపులు కొడదాం గురూగారూ - తియ్యకపోతే పగలగొడదాం..." చెమటలు పడ్తున్నాయి.

తలుపు దగ్గరికి వెళ్తూనే రెండు వ్రేళ్ళు మడిచి, నెమ్మదిగా తలుపు మీద చప్పుడు చేశాడు రాజారావు.

—జవాబు లేదు!

ఈసారి మరింత గట్టిగా కొట్టాడు.

"కామాక్షిగారూ" అని పిలిచాడు శేఖరం వణుకుతున్న గొంతుతో.

ఈసారి వెక్కిళ్ళు వినిపించాయి సన్నగా.

ఒక్కసారిగా ని శ్వాసించి, "హమ్మయ్య" అన్నాడు రెడ్డి.

చటుక్కున తల తిప్పాడు రాజారావు అతని వైపు

"బతికే వుంది" అనేశాడు రెడ్డి, హాయిగా గాలి పీల్చి వదుల్తూ.

"నోర్మయ్" చనువుగా కసుర్తూ అన్నాడు రాజారావు. "ఇంక రెండు నిమిషాల్లో సీను ప్రారంభం కాక పోతే ప్రైజు గోవిందా"

శేఖరం వాళ్ళిద్దర్నీ లోలోనే అస హ్యించుకున్నాడు.

"అక్కయ్యగారూ— తలుపు తియ్యండి" శేఖరం.

నిశ్శబ్దం!!

"అమ్మా, కామాక్షీ" రాజారావు, తియ్యగా.

"అయాం సారీ- రియల్లీ సారీ సిస్టర్" ఆఖరి పదాన్ని నొక్కి పలుకుతూ, కన్నుకొట్టాడు రెడ్డి.

"రెడ్డి నిజంగా బాధపడుతున్నాడండీ పాత్రలో మరీ లీనమయితే జరిగే అనర్థాల గురించి సీనియర్ నటి మీకు చెప్పాలా? ఈసారికి అతన్ని మీరు క్షమిం..."

తలుపులు తెరుచుకున్నాయి!!

అందరూ తెల్లబోయి నిలబడిపోయారు!!!

కామాక్షి బట్టలుమార్చుకుని, తర్వాత సీనుకి కావలసిన గెటప్‌లో వుంది. ఆమె బాగా ఏడ్చిందని ఆమె కళ్ళు చెబుతున్నాయి. అయితే ఆఖరి సీనుకి అటువంటి కళ్ళే ఆ పాత్రకు జీవం.

"మి... మ్మీరు ... నన్ను...ఎక్స్‌క్యూజ్..."

"దేనికి"

విస్తుబోయాడు రెడ్డి.

చేరుకున్న రాజారావు అన్నాడు, ఇందాక సీన్లో పాత్రలో మరీ లీనమైపోయి, కొంచెం తొందరపడ్డాడు. అందుకని భయపడుతున్నాడు. నాకు తెలుసు- ఇటువంటి చిన్న విషయాల్ని మీరు..."

"ముందు సీను ప్రారంభించండి. కాంపిటీషన్సని మరచిపోయారా?" గంభీరంగా హెచ్చరిస్తున్న ఆమె ముందు పిల్లులైపోయి, తలలూపి, గబగబా స్టేజి వైపు పరుగెత్తారంతా.

రాజారావు ఆనందంతో గిలగిల్లాడి పోతున్నాడు.


—అనుకున్నట్లుగానే ఈ సీను కూడా చాలా బ్రహ్మాండంగా వచ్చింది.

సీను ముగిసాక అయిదు నిముషాల పాటు ప్రేక్షకులు హర్షధ్వానాలు చేస్తూనే వున్నారు.

... ... ...

అయిదు నిముషాల్లో మేకప్ తుడుచుకుని, గ్రీన్ రూం ప్రక్కన వరండాలో మసక చీకటిలో నిలబడి వుంది కామాక్షి. అటుగా వచ్చిన ఒకరిద్దరు అభినందనలు తెలియజేస్తే, వినయపూర్వకంగా ముక్తసరిగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమెతో మాటలు పొడిగించాలనుకొన్న ఒక వ్యక్తి ఆమె వ్యక్తపరచిన అనాసక్తిని గ్రహించి, వెళ్ళిపోయాడు. ఆమె ఎప్పుడూ అంతే! నాటకం ముగిసాక పోజులు కొడుతూ, పడిపడి నవ్వుతూ, అందరి దృష్టి ఆకర్షించడం ఆమెకు అయిష్టం. ఆమె దృష్టంతా ఇప్పుడు ఇంటి మీద వుంది. నటిగా తన బాధ్యత అవసరాన్ని మించి సక్రమంగానే నిర్వహించింది. ఇప్పుడు గృహిణిగా నిర్వహించవలసిన తన బాధ్యతలకు డబ్బు అవసరం—

"గురువుగారూ.. కామాక్షి పేమెంటు




అడుగుతోంది. త్వరగా వెళ్ళాలిట" అన్నాడు శేఖరం గ్రీన్ రూంలోకి వచ్చి రాజారావుతో.

కానిప్పుడు రాజారావు కామాక్షి గురించి పట్టించుకునే స్థితిలో లేడు అభినందించడానికి వచ్చిన స్నేహితులతో ఆనందంలో కొట్టుమిట్టాడుతున్నాడు. అంతా తన ప్రతిభే అయినట్టు గర్వంగా చూస్తూ, గంభీరోపన్యాసాలిచ్చేస్తూ, అందర్నీ ఆకర్షిస్తున్నాడు.

రెడ్డి దగ్గరికి నడిచాడు శేఖరం. సమాజ ఆర్థిక అవసరాలన్నీ అతగాడే చూస్తుంటాడు కాబట్టి "రెడ్డిగారూ కామాక్షి డబ్బు అడుగుతోంది"

"డబ్బూ లేదు, గాడిద గుడ్డూ లేదూ పొమ్మను దొంగ ముండని. నాకు రెక్క రేగిందంటే నాలుగు తన్ని మరీ పంపిస్తాను...." అరిచాడు రెడ్డి.

నిశ్చేష్టుడైపోయాడు శేఖరం!!

ఆ అరుపుకి గోల సద్దుమణిగి, గ్రీన్ రూం అంతా నిశ్శబ్దం ఆవరించింది. అన్ని తలలూ రెడ్డి వైపు తిరిగాయి.

రాజారావు కంగారుగా అతని దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు.

రెడ్డి నోరు విప్పుతూనే 'గుప్పు' మని వాసన వచ్చింది. ఈ కొద్ది సమయం లోనే అతను ఆనందం పట్టలేక రెండు గుటకల 'మందు' మింగాడని గ్రహించాడు రాజారావు.

"హుష్" అన్నాడు కళ్ళు టపటపలాడించి, రెడ్డి భుజం నిమురుతూ.

"లేకపోతే ఏంటండి గురువుగారూ, నాటకాల మీద బతికే ముండకి ఇంత గీరా? దీనిలాంటి వాళ్ళని......"

గబుక్కున నోరు నొక్కాడు రాజారావు, చల్లగా, రహస్యంగా, "శాంతిం చాలి" అంటూ. ఆర్థిక అవసరాలకు రెడ్డి అవసరాన్ని గుర్తించిన వాడు రాజారావు. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులున్న సమాజాలు పాల్గొన్న ఈ

పోటీలో బహుమతి వస్తే, దానికి కామాక్షి తోడ్పాటే కారణమని గ్రహించినవాడు

గొంతు తగ్గించి గొణుగుతూనే వున్నాడు రెడ్డి, "మీ మొహం చూసి, నాటకం పాడయిపోతుందని పూరుకు న్నాను. లేకపోతే పీక పిసికేద్దును. నన్ను కాలెత్తి తంతుందా దొంగ ముండా..."

"ప్లీజ్ రెడ్డీ, నువ్వు శాంతించకపోతే మన పరువు పోతుంది. పైపెచ్చు స్టేజి మీద అప్పటికప్పుడు మీరు హద్దు తప్పి అలా నటించారని ఎవరైనా జడ్జీలకు మొరపెస్తే, మార్కులు దెబ్బతినే ప్రమాదమూ వుంది"

"ఏది ఏమైనా మీరిప్పుడు దానికిప్పుడు డబ్బులిస్తే నన్ను చాలా బాధ పెట్టినట్లే అవుతుంది. మనవిచ్చే డబ్బుల మీద బతికే మనిషినన్న సంగతి అది గ్రహించ గలగాలి. నా అంతటివాడిని తన్నడం, సారీ చెప్పించుకోవడం.... గీరంతా చప్పగా చల్లారాలి ఈడియట్‌కి" కచ్చి తంగా అన్నాడు రెడ్డి

"ఓ యస్, అలాగే. ఆమెకు భయ పడా మనం సారీ చెప్పింది, నాటకం పాడు చేస్తుందేమోననిగానీ. ఎనీహౌ, డబ్బులయితే ఇప్పుడివ్వొద్దు మనం" అని భుజం తట్టి, "శేఖరం, ఈ రెండ్రూ పాయలూ కామాక్షికి ఇచ్చి, రిక్షాలో పొమ్మను ఇంటికి. రేపిస్తానన్నానన్చెప్పు పేమెంటు" అంటూ పోటందించాడు రాజారావు.

సారీ, అక్కయ్యగారూ. డబ్బులు రేపు..." చెప్పడానికి బాధ పడ్డాడు శేఖరం.

"ఫరవాలేదులే తమ్ముడూ, నేనంతా విన్నాను. ఇలా ఇవ్వు ఆ రెండు రూపా యలూ" అని అందుకుని, రోడ్డు మీదకు నడిచింది కామాక్షి.

"బాగా చీకటి పడింది, కరెంటు కూడా లేనట్లుంది అటువైపు. దిగబెట్ట మంటారా అక్కయ్యా".

"ఫర్వాలేదులే-నే వెళ్ళిపోతాను ఈ చీకటి నా కలవాటే"

—గబాగబా పడుతున్నాయి కామాక్షి అడుగులు.

ఆమె దృష్టంతా ఇంటిమీదే వుంది. అయిదేళ్ళ ఒక్కగా నొక్క కొడుకు తీవ్రజ్వరంతో మంచానపడున్నాడు. తాగు బోతు భర్త ఇంటి పట్టున వుండి, వాడిని చూసుకుంటున్నాడన్న నమ్మకం లేదు. తనకి నాటకాల్లో నటించి సంపాదించితే తప్ప కుటుంబ పోషణకి వేరే మార్గం లేదు. ప్రక్కింటి ముసలమ్మని బాబుని కొంచెం చూస్తుండమని బ్రతిమలాడి, నాటకం వెయ్యడానికి వచ్చింది తను.

'టప్' మని చినుకొకటి చేతి మీద పడగానే చటుక్కున తలెత్తి చూసింది. ఆకాశాన్ని కారుమబ్బులు కమ్ముతు న్నాయి. గబగబా అడుగులు వేస్తున్న కామాక్షికి కొడుక్కి ఏమయినా తినడా నికి తీసుకువెళ్ళాలని గుర్తొచ్చింది. తాత టీకొట్టు వైపు నడిచి ఓ రొట్టె కొని, చినుకులకు తడవకుండా కొంగు చాటున కప్పుకొంది. చిల్లర తీసుకొంటూండగా ప్రక్కనే అతి దగ్గర్లో చిన్నగా దగ్గు వినిపించి, చటుక్కున తల తిప్పింది.

"రేటెంత అమ్మడూ?" ఇకిలిస్తూ అడుగుతున్నాడొక తుమ్మమొద్దులాంటి మనిషి.

"పళ్ళు రాల్తాయి" అంటూ, పయిట ఒంటి నిండా కప్పుకుని, గాభరాగా రోడ్డు మీదకు వచ్చి, పరుగులాంటి నడ



# అడ్డదారి

రాజుగారికి వేటాడటం అంటే ఎంతో ఇష్టం అందుచేతనే చాలఖరీదు పెట్టి వేట కుక్కను కొన్నారు. ఒకరోజు ఆ కుక్కను వేటకు తీసుకువెళ్ళారు. అది మొదట పెద్దపులి వాసనలు పసిగట్టి అది వెళ్ళిన త్రోవలో కొంతదూరం పోయి ఆ తర్వాత నేలవాసన చూసి ఆ దారి విడచి వేరే దారి పట్టింది. ఇప్పుడు ఆకుక్క పెద్దపులిని వెంబడించటం మాని దానిదారిలో అడ్డంగ పరుగెత్తిన జింకను వెంబ డిస్తుంది. రాజుగారు ఏదో ఒకటి దొరుకుతుందనే ఆశతో కుక్కను వెంబడిస్తు న్నారు. అది మరల నేల మట్టి వాసనచూసి జింక వెళ్ళిన త్రోవలో అడ్డంగ పరు గెత్తిన కుందేలు వెళ్ళిన త్రోవను వెంబడించింది. తర్వాత ప్రక్కకుపోయి గట్టిగ మొరుగుతూంటే రాజుగారు అదేదో పెద్ద జంతువని కడుజాగ్రత్తతో తుపాకిని గురి పెట్టుకొని వడిగనడచుకుంటూ వస్తే అది అడవి పిల్లి.

మనలో చాలమంది వేటకుక్కను పోలినవారే. ముందు ఎంతో ఆర్భాటంగ ఒక మంచి పనిని మొదలు పెట్టుతారు. క్రమంగ చేరవలసిన గురి నుండి దూరంగ పోతూ వ్యర్థమైన వాటియొక్క అన్వేషణలో పడి అడ్డదారిలో సాగిపోతాము.

అనేకమంది భక్తులు కూడ అంతే. దేవునికి సమీపంగ నివసిస్తూ, ఇహలోక సంబంధమైన ఆకర్షణలో పడి వాటిపై ఆసక్తి కలిగి మొదట అనుకొన్న గమ్యము నుంచి చూస్తు చూస్తుండగనే చాల దూరంవెళ్ళి పోతుంటారు. పరసంబంధమైన సంగతులకు దూరమై, లోకపు ఆకర్షణలో మునిగిపోవుట సత్యం. లోకసహవాసము నుండి, దూరంగ నివసింపని యెడల, దైవ సహవాసమునకు దూరం కావలసి వస్తుందేమో.

ఉచితం !!!

దైవ స్వరూపుడైన యేసుక్రీస్తుజీవిత చరిత్ర, ఆయన కమనీయబోధలు సులభ శైలిలో వివరింపబడిన అందమైన పుస్త కం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా ఈ రోజే మాకు వ్రాయండి. పోస్టుఖర్చులు మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము.

ఉచితం !!!

డా॥ ఎస్. జాన్ డేవిడ్,<br>
ఫార్ కార్నర్స్,<br>
పోస్టు బాక్సు నెం. 14,<br>
**చిలకలూరిపేట,**<br>
గుంటూరు జిల్లా,<br>
A. P.

GOSPEL MESSAGE INSERTED BY-FAR CORNERS.

కతో ముందుకు సాగింది.

"అబ్బో- పేద్ధ పతివ్రతండీ. అందరి ముందూ జాకెట్టు చింపించుకున్నప్పుడూ ఏమయిపోయిందో" బండరాళ్ళు దొర్లించినట్లు నవ్వులు ఆమెని వెంటాడాయి.

"కన్నీళ్ళను కళ్ళల్లోనే కుక్కుకుని పడివడిగా నడుస్తూన్న ఆమె మీద జనం కారుకూతల్లాగే వానకూడా జోరుగానే పడసాగింది.

.... .... ....

పోటీ ఫలితాలు వింటూనే చప్పట్లు మిన్ను ముట్టాయి.

ఆనందంతో పిచ్చికేకలు పెట్టాడు రెడ్డి. రాజారావుని అమాంతం పైకి ఎత్తేస్తూ, "బెస్ట్ ప్రొడక్షన్ గురువుగారూ" అనరిచాడు.

రాజారావు కళ్ళు విజయగర్వంగా మెరిసాయి.

పెదవి చివరి భాగం అలవోకగా పైకి లేచింది.

'ఈ విజయం కామాక్షిదే' అని మనస్సులో అనుకుని, పైకి నీ నటనను మనసారా అభినందిస్తున్నాను. రెడ్డీ" అన్నాడు.

మెలికలు తిరిగిపోయాడు రెడ్డి.

"ఈ శుభ సమయంలో మనం మందు కొట్టకపోతే మనసు వూరుకోదేమో నడవండి మరి" అని కూడా అన్నాడు రెడ్డి.

"ఇప్పుడింక మనం కామాక్షికి ఆమెకొచ్చిన షీల్డు పేమెంటూ ఇచ్చెయ్యొచ్చేమో రెడ్డీ" అనడిగాడు రాజారావు.

"పేమెంట్ పడేస్తే చాల్లెండీ— షీల్డు మా యింట్లో పెడ్తా" అంటూ, రోడ్డవతల చీకటిలోకి కళ్ళు పొడుచుకు చూసి,

"అదుగో దాని మొగుడు లింగమూర్తిగాడిటే వస్తున్నాడు" అన్నాడు రెడ్డి.

వానలో తడిసి ముద్దయిన లింగమూర్తి తూలుతూ, వాళ్ళ దగ్గర కొచ్చాడు "ఏం బాబూ మనకి బెస్ట్ ప్రొడక్షనొచ్చిందటగా?" అంటూ.

అవునన్నట్లు తలూపాడు రాజారావు. 'మా ఆవిడ వెళ్ళిపోయిందాండి' అని అడుగుదామనుకుని, అదంత అవసరమయిన ప్రశ్న కాదని భావించుకుని, "దానిగ్గాని డబ్బులిచ్చేరేటండీ?" అనడిగాడు. ఆ ప్రశ్నలోని కంగారుని గమనించి, చిన్నగా నవ్వుకుని, "లేదులే" అని అభయమిచ్చి, "రెడ్డీ పాపం లింగమూర్తికి డబ్బవసరం కదా చూడు" అన్నాడు రాజారావు.

"ఇదుగో కంట్రాక్టు ప్రకారం రెండొందలూ. ప్రొడక్షన్ వచ్చింది కాబట్టి మరో పది రూపాయలు ఎక్స్ట్రా యిస్తున్నాం"

"చాలా థేంక్సండీ" అంటూ ఆబగా అందుకున్నాడు లింగమూర్తి.


"కాని లింగమూర్తీ - నీ పెళ్ళాన్ని కొంచెం ఒళ్ళు దగ్గర పెట్టుకుని నటించమను" అని హెచ్చరించాడు రెడ్డి.

"అంత మాటఅనేసేరేటండి సార్- అది మహానటండీ"

"మహానటే కాని లింగమూర్తీ- పాత్రలో మరీ లీనమైపోయి, స్టేజి మీద రెడ్డి గారిలాంటి వారి మీదే చెయ్యి చేసుకుంటే తనీ వూళ్ళో మళ్ళీ మొహానికి రంగేసుకో గలదా" మెత్తగా బెదిరించాడు రాజారావు.

రెడ్డి మీసం ఎగదోసాడు.

వింతగానూ బెదురుగానూ చూసాడు




లింగమూర్తి.

వివరంగా చెప్పాడు రాజారావు. రెడ్డి చేసిన పాడు పని తప్ప.

ఉగ్రుడై పోయాడు లింగమూర్తి.

"అంత పని చేసిందా అని కోపంగా గొణిగాడు.

"మరేం లేదు— మొహానికి రంగేసుకుంటే గానీ సంసారం గడవని మనిషి మాతో గొడవ పెట్టుకుంటే మంచిది కాదని హెచ్చరిక అంతే" అన్నాడు రాజారావు.

"మందేసుకున్నావా- వేసుకుంటావా?" అగ్నికి ఆజ్యం జతపర్చుతూ అడిగాడు రెడ్డి— మరో పది నోటు అందిస్తూ.

"నాకు మీ సీటు సరిపడదులెండి సార్- నాదే" అని వెకిలిగా నవ్వి, దానికి నే బుద్ధి చెప్తానండి- ఎప్పుడూ మాత్రం దాన్నే బుక్ చెయ్యండి మీ నాటకాలకు బాబ్బాబూ" చేతులు జోడించి ఇంటి ముఖం పట్టాడు లింగమూర్తి.

.... .... ....

కాలిన పెనం లాంటి కొడుకు శరీరాన్ని తడిబట్టతో తుడుస్తూ, మూతలు పడుతూన్న కళ్ళ వైపు పిచ్చి భయంగా చూస్తూ, చిరుదీపపు వెల్తుర్లో బిక్కు-బిక్కుమంటూ కూర్చునుంది కామాక్షి.

బయట వాన మొత్తుతోంది.

పై కప్పు చిల్లుల్లోంచి నీళ్ళు కురుస్తోన్న చోటల్లా గిన్నెలుంచింది. తాగుబోతయినా ఇటువంటి సమయంలో భర్త ఇంటి దగ్గరుంటే ఎంత ధైర్యంగా ఉండును అనుకుంది. సమయానికి డాక్టరు సాయంలేకనే పెద్దపిల్ల పోయింది. ఇప్పుడు వీడేమవుతాడో?.... గుండెలు దడదడలాడాయి. వీడే కాదు మరో ఆరు నెలల్లో ఈ ప్రపంచంలోకి రాబోయే, తన కడుపులో రూపు సంతరించుకుంటూన్న మరో జీవి.... ఒక్కసారిగా దుఃఖం ముంచుకురాగా. మంచం మీద తల ఆన్చి, వెక్కి- వెక్కి- ఏడ్చింది కామాక్షి-

గడిచిన గతం తెరలు తెరలుగా ఆమె ముందు.... ....

చెంగు చెంగున గెంతుతూ, తోటి




పిల్లల మధ్య రాజకుమార్తెలా ఆడుకున్న రోజులూ........

తండ్రి గుండెలమీద తన చిన్న పిడి కిళ్ళతో గ్రుద్దుతూ, మారాం చేసిన రోజులూ........

తల్లి బ్రతిమలాడుతూ గోరుముద్దలు తినిపించిన రోజులూ........

స్కూలు నాటకాల్లో అమోఘంగా నటించి, మేష్టర్లందరి అభిమానం చూర గొన్న రోజులూ........

వయస్సులో మిసమిస లాడుతూన్న లింగమూర్తి బావ, దొడ్లలోనూ, తోట ల్లోనూ దొంగచాటుగా తనను తిప్పుతూ, తియ్యని కబుర్లు చెప్తుతూ, వెండి తెర మీద తనకి బంగారు భవిష్యత్తుని చూపి స్తానని ఆశలు కలిగించిన రోజులూ....

-పై కప్పు కూలిపడ్డట్టు, భళ్ళున తలుపులు తెరచుకున్నాయి.

అదిరిపడింది కామాక్షి. జ్వర తీవ్రతలో ఒళ్ళెరుగని స్థితిలో వున్న బిడ్డ సైతం తృళ్ళిపడ్డాడు అప్రయత్నంగా బిడ్డ గుండెల మీద చెయ్యి వేసి నిమురుతూ, తలుపుల వేపు చూసింది కామాక్షి.

-తూలి పడబోయి, నిలదొక్కుకుని, చింతనిప్పు కళ్ళతో అడుగుతున్నాడు లింగమూర్తి, ఏవేఁ ముండా- ఒళ్ళు పొగరెక్కిందా, లేక డబ్బెక్కువ య్యిందా?"

గబుక్కున లేచి, భర్త దగ్గరకు పరుగెత్తి, పట్టుకుని, "నానిగాడికి ఒళ్ళె రుగని జ్వరంగా వుందండీ- నా చేతిలో చిల్లు కానీ లేదు. నాకు భయంగా వుంది" అంది ఒణుకుతూన్న గొంతుతో.

వెంటనే ఆమె చెంప ఛెళ్ళుమంది!!


నిర్విణ్ణురాలై చూసింది ఆమె-

"చచ్చుముండా - నేనడిగేదేవిటి, నువ్వు చెప్పేదేవిటి ?" గద్దించాడు. తెల్ల మొహంతో చూసింది కామాక్షి అతని అర్థంలేని వాగుడికి.

"రెడ్డిగారిని.... స్టేజిమీద .... వెయ్యి మంది ఎదురుగా.... తంతావా ? ఎంత కండ కావరమే నీకూ ?"

"ఆ విషయం తీరికగా చెబ్తాను మీకు. ముందు నానిగాడి పరిస్థితి చూడండీ"





—గబుక్కున ఆమె జుట్టు అంది పుచ్చుకున్నాడు లింగమూర్తి. "ముందు నేనడిగిన దానికి జవాబు చెప్పక పోయా వంటే వాడ్నీ, నిన్నూ కూడా పీకలు పిసిగి చంపేస్తాను "

"ఎవరు చెప్పారు మీకు ?"

"ఆయనే చెప్పారు"

"అలాగా - అంతకు ముందు ఆయన చేసిన పనిచెప్పలేదా ? నేనంతగానూ రియాక్షన్ ఇవ్వకపోతే నాటకం పాడయి పోతుంది. అందుకే అలా నటించాను"

"ఏంచేశాడాయన ?"

"పోన్లెండి-అయిపోయిందేదో అయి పోయింది"

"ఏంటా డొంకతిరుగుడు సమా ధానం - తల తిరుగుతోందా ? రెడ్డిగార్ని తన్నమని రిహార్సల్సులో నీకు చెప్పారా ?"

"అంతకు ముందు అంత దారుణంగా నటించమనీ అతనికి చెప్పలేదు"

"ఏం చేసాడో చెప్పిచావు" అంటూ జుట్టుపుచ్చుకు గుంజాడు.

"నా జాకెట్టు చింపాడు. చాలా ? ఇంకా వివరంగా చెప్పాలా ?" వెర్రికేక పెట్టి, క్రింద కూలబడి, చేతుల్లో ముఖం దాచుకుని. బావురుమంది కామాక్షి.

అప్రయత్నంగానే ఆమె జుట్టుని వదిలి పెట్టాడు లింగమూర్తి. మత్తుదిగి నట్లయ్యింది. తలవిదిలించాడు. రెండు నిమిషాలు ఏమీ మాట్లాడలేదు. క్రింద కూలబడి ఏడుస్తూన్న భార్య ప్రక్కన కూర్చుని, తలనివురుతూ, "పిచ్చి మొహమా - ఇలాంటి విషయాలు నాకు చెప్పాలి కానీ, నీలో నువ్వు బాధపడ్తే ఎలా ? వాడు చేసిన దాని ముందు నువ్వు తన్నడం చాలా తక్కువ సంగతి. నీ తరపున అడిగే వాళ్ళెవరూ లేరనుకుం టున్నాడేమో. నీకు నేనున్నానే" అన్నాడు లింగమూర్తి అనునయంగా.

తలెత్తి తెల్లబోయి చూసింది కామాక్షి భర్తేనా ఈ మాటలంటున్నదీ !!? పెళ్ళి లికిరాగా భర్తకు బల్లిలా కరుచుకు పోయింది.

**ఓహో గులాబి బాలా**

రామకృష్ణారావ్ తన ఫ్రెండ్ సుభాషిణిని ఎప్పటినుంచో కౌగిలించు కోవాలనీ ఆమెతో ప్రణయం జరపా లనీ కలలు కంటున్నాడుగానీ అందుకు ధైర్యం చాలటం లేదు.

ఆమె పుట్టినరోజునాడు అతను కొంచెం ధైర్యంచేసి ఓ గులాబీ పూవు కొనుక్కెళ్ళాడు.

ఆమె ఆనందంతో ఆ పూవు అందుకని అతని చెక్కిలిమీద సున్నితంగా ముద్దుపెట్టుకుంది.

రామకృష్ణారావ్ ఛటుక్కున బయటకు పరుగెత్తబోయాడు.

సుభాషిణి ఖంగారుపడింది.

"నేనలా చేసినందుకు నువ్వేమి అనుకోలేదుకదా?" అనడిగింది బెదురుగా.

"అబ్బే అదికాదు! పెద్ద పెద్ద గులాబీ దండలు తెద్దావనీ..." పరుగెడుతూ అన్నాడతను.

ఆమె నుదుటి మీద ముద్దు పెట్టుకుని, వీపు నిమురుతూ, "వాడు పలుకుబడి వున్న వాడయినా, వాడమ్మా మొగుడయినా మరేం ఫర్వాలేదు" అన్నాడు.

ఆరాధనగా చూసింది భర్తముఖంలోకి కామాక్షి.

ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు నవ్వుతూ, జెండాలా లేచి నిల్చుని, చికిలింత చూపుతో అన్నాడు లింగమూర్తి, "రెడ్డీ - మాగొప్ప పన్జేశావయ్యా. నీ పిలక నా చేతుల్లో వుందిప్పుడు. ఓ పది రూపాయలు ముట్టచెప్పి, చేతులు దులుపుకుందాం అనుకున్నావా? అమ్మదొంగా!"

-కామాక్షి భ్రుకుటి ముడిపడింది. తెల్లబోయి చూస్తూ, లేచినిలబడి, "ఏమండీ - ఏవిటి మీరంటున్నదీ?!!" అంటూ దగ్గరగా చేరింది.

"ఓ నా బంగారు బాతుగుడ్డా! వాడు నాకు బాకీ పడ్డాడే-మరి అర్జంటుగా ఆ డబ్బులు గుంజొద్దూ? నీ జాకెట్టు చింపిన మహత్కార్యానికి మూడొందలు బాకీపడ్డాడు కదామరినాకు?! రేప్పొద్దున్న మరో అడుగు ముందుకెళ్లి నీచీర చింపడమనే శుభకార్యం చేశాడనుకో -, వాడి కాళ్ళకు దణ్ణంపెట్టి, కనీసం అయిదొందలన్నా గుంజనటే పిచ్చిపిల్లా...." ఆనందంతో పెట్రేగిపోతూ, చేతులు వూపేస్తూ, హాయిగా నవ్వేస్తూ లింగమూర్తి ఏదేదో చెప్పుకు పోతున్నాడు గాని....

మెదడు మొద్దుబారిపోయి, శరీరంలో నరాలు గుంజేస్తూండగా, కాళ్లుపట్టుతప్పిపోయి, నేలకు ఒదిగి పోతున్నట్లు కామాక్షికి తెలియదు గాని....

మంచం మీద బాబు పీడకలతో ఉలికి పడ్డట్టయి గబుక్కున కళ్ళుతెరచి, బిగుసుకు పోయాడు....

ఆమె కడుపులో రూపుదిద్దుకుంటూన్న ప్రాణి భయంతో బావురుమని సొమ్మసిల్లి పోయింది....

"వెర్రిముండ, ఎప్పుడు బతకనేర్చుతుందో" అంటూ ఒకజాలి నిట్టూర్పు విడిచి, "రెడ్డీ, నోట్లు లెఖ్కపెట్టు" అని పెదవులు తడిచేసుకుంటూ, వెర్రి ఆనందంతో బయటకు ఉరికాడు లింగమూర్తి.

బయట ఆకాశం గుండె బద్దలయినట్లు రోదిస్తోంది—

విసురుగా, వెర్రిగా, లోపలకు దూసుకొచ్చిన గాలికి గూటిలోని నటరాజ పటం క్రిందపడి ఛళ్లున ముక్కలయ్యింది. ●




60 రోజుల ఉచిత వాడకం
పండుగ ప్రత్యేకం—టేప్ రికార్డర్ ఉచితం

జెట్ నేషనల్ ఆల్ వరల్డు టు-ఇన్-వన్ మోడల్-85 ట్రాన్సిస్టర్ తో కలిపి పోస్టేజి, ప్యాకింగ్, సేల్స్ టాక్స్ మరియు ఒక కాసెట్ ఉచితంగా కలిపి సెట్ రు. 140/- కే లభిస్తుంది. మీకు తృప్తి నివ్వని ఎడల త్రిప్పి పంపేయవచ్చు ఇంగ్లీషులో మాత్రమే క్రింది అడ్రసుకు పంపండి. అడ్వాన్సు అక్కరలేదు.



**B. S. ENTERPRISES ( 16 )**
**P. B. No. 9455 Delhi-110051**



60 రోజుల ఉచిత వాడకం
పండుగ ప్రత్యేకం—టేప్ రికార్డర్ ఉచితం

జెట్ నేషనల్ ఆల్ వరల్డు టు-ఇన్-వన్ మోడల్-85 ట్రాన్సిస్టర్ తో కలిపి పోస్టేజి, ప్యాకింగ్, సేల్స్ టాక్స్ మరియు ఒక కాసెట్ ఉచితంగా కలిపి సెట్ రు. 140/- కే లభిస్తుంది. మీకు తృప్తి నివ్వని ఎడల త్రిప్పి పంపేయవచ్చు ఇంగ్లీషులో మాత్రమే క్రింది అడ్రసుకు పంపండి. అడ్వాన్సు అక్కరలేదు.



DEEPAK ENTERPRISES (14).
86, Govindnagar, AMBALA CANTT.